ప్రజావాణిలో వెల్లువెత్తిన ఫిర్యాదులు



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సమస్యలను తెలుసుకుంటున్న డీసీ నరసింహ

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్ ప్రజావాణిలో జడ్సీ అపూర్వచౌహాన్, అధికారులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7: ప్రజా సమస్యలపై ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఫిర్యాదులతో వెల్లువెత్తాయి. సోమవారం కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ కార్యాలయం పరిధిలో జరిగిన ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఆరు సమస్యలు, గాజులరామారం సర్కిల్ పరిధిలో నాలుగు ఫిర్యాదులు మొత్తం పది ఫిర్యాదులు అందినట్లు జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కార మార్గాలు చూపాలని ఆయా విభాగాల అధికారులతో చర్చించారు.

మియాపూర్ : పార్క్ కబ్జాకు గురి కాకుండా అభివృద్ధి చేయాలని ఏసీపీకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి

మియాపూర్ : చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీ మోహన్ రెడ్డి సెలవులో ఉండడంతో పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ నాగిరెడ్డి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫ్రెండ్స్ కాలనీలో పార్కు కబ్జాకు గురి కాకుండా కాపాడి, పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అనంతరం పట్టణ ప్రణాళిక ,రెవెన్యూ విభాగాలకు సంబంధించి పలు వినతులను ఏసీపీ స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు చేపడతామని ఏసీపీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్ 13 ఫిర్యాదులు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 13 ఫిర్యాదులు వచ్చినట్లు జడ్సీ అపూర్వ చౌహాన్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 7, ఎలక్ట్రికల్ విభాగానికి 1, ఇంజనీరింగ్ విభాగానికి 4, అకౌంట్స్ విభాగానికి ఒక ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.

మూసాపేట సర్కిల్ ఆఫీస్ లో..

కేపీహెచ్బీ కాలనీ 7వ పేజ్‌లో ప్రజా సమస్యల పరిష్కరించాలని కాలనీవాసులు మూసాపేట సర్కిల్ ఆఫీస్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. విద్యుత్ వీధి దీపాలు వెలగడం లేదని, వీధి కుక్కల బెడద, ఫుడ్ పాత్‌ల ఆక్రమణ, రోడ్ల పక్కన పైవేటు వ్యక్తులు డబ్బాలు పెట్టడం, ట్రాఫిక్ సమస్యలు, రోడ్ల పైన మద్యం, గంజాయి సేవించడం లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో స్థానికులు సత్యనారాయణ, వేణుగోపాల్, చెన్నారెడ్డి, శర్మ, జితేందర్, నరసింహులు, ఆదిలక్ష్మి, పద్మావతి, విజయలక్ష్మి, నరసింహస్వామి పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డు ప్రారంభం

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కురుమయ్యగారి కొండలరావు, గొట్టిముక్కల వెంగళరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసిరావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన లవకుశ నాటకం

నాటక ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులతో ఆలయ కమిటీ ప్రతినిధి, బీఆర్ఎస్ నాయకుడు సురభి రమేశ్‌రావు

మియాపూర్, ఏప్రిల్ 7:శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయినగర్ సాయిబాబా ఆలయంలో లవకుశ పౌరాణిక నాటక ప్రదర్శనను సోమవారం చేపట్టారు. 50 మంది కళాకారులు నాటక ప్రదర్శనలో పాల్గొన్నారు ఆలయ కమిటీ ప్రతినిధి, బీఆర్ఎస్ నాయకుడు సురభి రమేశ్‌రావు కళాకారులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు.

మరుగున పడుతున్న పౌరాణిక కళలను సంరక్షించుకోవాలి బాధ్యత అందరిపై ఉన్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కపిల్‌రాజ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

16న తైబజార్ వేలం పాట

దుండిగల్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో తై బజార్ వేలం పాటను 16వ తేదీన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ తెలిపారు. ఔత్సాహిక గుత్తేదారులు 15వ తేదీ 11 గంటలలోపు దుండిగల్ పురపాలక సంఘం కార్యాలయంలో ఏదైనా జాతీయ బ్యాంకులో తీసిన రూ.లక్ష డీడీతోపాటు సాల్వెన్సీ సర్టిఫికెట్ అందజేయాల్సి ఉంటుందన్నారు. 16న మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో వేలం నిర్వహిస్తామన్నారు. పాట రూ.6 లక్షల నుంచి మొదలవుతుందని, వేలం పాట దక్కించుకున్న వారు మున్సిపాలిటీ నిర్ణయించిన రేట్ల ప్రకారమే తోపుడుబండ్లు, చిల్లర దుకాణాలు, చిరువ్యాపారుల నుంచి వసూలు చేయాల్సి ఉంటుందన్నారు. కాంట్రాక్టు దక్కించుకున్న వారే పనులు నిర్వహించాలని, ఇతరుల పేరిట బదిలీ చేయడం, సబ్‌లీజుకు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి నెల రసీదులను కార్యాలయంలో దాఖలు చేయాలని తెలిపారు.

అఖిలభారత రజక ధోబి మహాసంగ్

మహిళా విభాగం అధ్యక్షురాలిగా నవ్య

దుండిగల్, ఏప్రిల్ 7: అఖిలభారత రజక ధోబి మహాసంగ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేటలోని రాజీవ్ గృహకల్పకు చెందిన పి. నవ్య నియమితులయ్యారు. ఇటీవల జరిగిన మహాసంగ్ రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చల్లా వీరేశం ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవ్య మాట్లాడుతూ.. తనకు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు, రజకుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని ఆమె తెలిపారు.

ఓయూ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం

హెడ్‌గా ప్రొఫెసర్ సతీశ్ కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ పి.సతీశ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన హెడ్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను విద్యార్థులు కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకుడు తోట శ్రీనివాస్, పరిశోధక విద్యార్థులు రవీందర్, వినోద, భాగ్య పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నాం

దుండిగల్ : ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని ఆఫీస్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఎమ్మెల్సీని సోమవారం కలిశారు. పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా.. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

కనుల పండుగ శ్రీరామ పట్టాభిషేకం

అల్లాపూర్ : శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మోతీనగర్ పరిధి కబీర్‌నగర్‌లోని శ్రీ శివ రామాంజనేయ ఆలయంలో సోమవారం శ్రీరామ పట్టాభిషేకం కనుల పండుగ జరిగింది. ప్రధానార్చకులు శ్రీనాథ్ శర్మ ఆధ్వర్యంలో 108 కలశారాధన చేసి, సప్త ఋషులను ఆహ్వానించి పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం సర్వాభరణ మూర్తిగా ప్రత్యక్షమైన స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ నరసింహయాదవ్

బాలానగర్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం అస్మాత్‌పేట నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ నరసింహయాదవ్ దంపతులు హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో భూమి పూజ చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్రె జంగయ్య, మన్నే ఉదయ్‌కుమార్, గడ్డం నర్సింగ్‌రావు, లలిత, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, రాజు గౌడ్, వెంకటేశ్, నగేశ్, బాలరాజు, మక్కల సత్యనారాయణ, గణేశ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 7: కూకట్‌పల్లి రాందేవ్ రావ్ వైద్యశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని వైద్యశాల సీఈవో ఎన్.యోబు తెలిపారు. సోమవారం తల్లిపిల్లల ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యశాల యాజమాన్యం విక్రం దేవ్‌రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు, మెడికల్ డైరెక్టర్ కమలాకర్, సీఈవో ఎన్.యోబు ప్రారంభించారు.

వైద్యశాల డాక్టర్లు ఛాయాదేవి, భవాని దివ్యల ఆధ్వర్యంలో వందమందికి పైగా ఉచితంగా పరీక్షలు చేశారు. ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

నేడు ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

బాలానగర్, ఏప్రిల్ 7 : బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులల్లో పట్టుబడిన పలు వాహనాలకు మంగళవారం ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్లు బాలనగర్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ వేణు కుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు రూ.2 వేలు డీడీతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుక వచ్చి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన సూచించారు. మరింత సమాచారం కోసం 87126 58739, 94 92460840 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పాము కాటు..

పరిస్థితి విషమం

జీడిమెట్ల : ఆడుకుంటున్న ఐదేండ్ల బాలుడిని పాము కరిచింది. ఈ ఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సుభాష్‌నగర్‌లో ఉంటున్న శివకుమార్ ఆడుకుంటుండగా నాలా నుంచి వచ్చిన పాము బాలుడిని కాటేసింది. అది గమనించిన తల్లిదండ్రులు షాపూర్‌నగర్‌లోని యూపీహెచ్ సీకి తరలించారు. బాలుడి పరిస్థితి విషమించడంతో వెంటనే గాంధీ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ – రూపాయలు) టమాట 13, వంకాయ 18, బెండ 40, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకర 35, బీర 35, క్యాబేజీ 10, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 15, క్యాప్సికం 35, ఆలుగడ్డ 25, కీరా 15, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 80, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, ముసగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని ...., పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతు బజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

పనుల్లో జాప్యం..అవస్థల్లో వాహనదారులు

ఇటీవల కురిసిన అకాల వర్షానికి ప్రధాన రహదారిపై చేరిన వరద నీరు

గాంధీనగర్‌లో తవ్వి వదిలేసిన వరద కాలువ

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 7 : అధికారుల ప్రణాళిక లోపం, పనుల్లో నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ పారిశ్రామిక, వాణిజ్య సముదాయాల ప్రాంతం. రెండేండ్ల క్రితం ప్రధాన రహదారిలో డివైడర్ ఏర్పాటు చేసి రోడ్డు విస్తరించారు. లోతట్టు ప్రాంతాలు ఉండడంతో వర్షాకాలం నీరుచేరి ఇబ్బందులు నెలకొంటున్నాయి. ఈ నేపథ్యంలో 8 నెలల క్రితం రూ.1.60 కోట్లు కేటాయించారు. వీటితో ఎర్రగోడల నుంచి శివాజీ విగ్రహం వరకు వరుదకాలువ ఏర్పాటు చేసి నీరుసాఫీగా వెళ్లేలా అంతర్గత డ్రైనేజీ నిర్మించాల్సి ఉన్నది. పారిశ్రామిక నిధులతో మొదలైన పనులు ఆదిలోనే హంసపాదు చందంగా ఆగిపోయాయి. పలుచోట్ల రాతి నేల ఉండడంతో గుత్తేదారు తవ్వి పనులు చేయలేక చేతులెత్తేశాడు.

రెండు నెలలుగా రోడ్డుపై వ్యర్థాలు

రెండు నెలలుగా రోడ్డుపై వ్యర్థాలు వాహనదారులకు ప్రయాణించాలంటే చుక్కలు చూపెడుతున్నాయి. పనులు చేయకపోయినా కనీసం వ్యర్థాలైనా పక్కకు తరలించకుండా వదిలేయడం సరికాదని స్థానికులు వాపోతున్నారు. పనుల పురోగతిపై దృష్టి సారించని అధికారులు సాంకేతిక సహాయంతో పనులు చేపట్టాల్సి ఉన్నా.. ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకి గాంధీనగర్ ప్రధాన రహదారి జలమయంగా మారి గంటల తరబడి రోడ్డుపై నీరు నిలిచిపోయింది. ఇక వర్షాకాలంలో భారీవానలకు నీరు ఎలా పోతుందోతెలియని పరిస్థితి నెలకొన్నది. అధికారులు వెంటనే స్పందించి పరిశీలించాలని స్థానికులు, పరిశ్రమల యజమానులు కోరుతున్నారు. జగద్గిరి గుట్ట నుంచి షాపూర్ వెళ్లే దారిలోనే బ్రిడ్జి వద్ద సమస్య ఉన్నది. బ్రిడ్జి పనుల నేపంతో ప్రత్యామ్నాయ రహదారి తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభాలు, గోతులమయంగా ఉన్న రహదారిలో రాత్రిపూట ప్రయాణం ప్రమాదాలకు నిలయంగా మారుతున్నది. రహదారిని గుంటలు పూడ్చి వాహనాలు సాఫీగా వెళ్లేలా చూడాలని స్థానికులు అంటున్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE : AT :: VIKARABAD
O.S.NO. 750 OF 2022
BETWEEN:
Harijan Papaiah & others ...Plaintiffs
AND
Harijan Mallaiah & others...Defendants
To
Ramdin Manju Bai, W/o. Ramdin Mahavir Singh, Aged About 56 Years, Occ: Business, R/o. H.No. 1-6, Nanak Ramguda, Serilingampally Mandal, Ranga Reddy Dirstict, Hyderabad.
NOTICE
Take Notice that the Plaintiffs filed a Suit Partition and Separate Possession against the Defendants and same is coming for your i.e., Defendant No. 7, Appearance and same are posted on 01-05-2025 for your Appearance, as such you are may Appear either in person or through your Advocate on 01-05-2025 at 10.30 A.M. at the above mention Court, failing which the matter will decided on merits.
"BY ORDER"
D.ANANDAM,
P.MALLAIAH, Advocates
Office: Opp: RDO Vikarabad, Vikarabad Muncipality & District,
Ph: 9440341173, 9440745517.

బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా నా క్లయింట్ సయ్యద్ మునావర్ అలి తండ్రి స్వర్గీయ సయ్యద్ మహమూద్ అలి, వయస్సు సుమారు 51 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ జాబ్, నివాసం: ఇం.నెం.1793, ఓల్డ్ MIG, BHEL, రామచంద్రాపురం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502032 వారు రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, నల్లగండ్ల గ్రామం, BHEL MIG కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లిమిటెడ్ వద్ద గల, సర్వే నం.26 మరియు 401 నుండి 412లో, 223.18 చ.గజాలు లేదా 186.60 చ.మీటర్లు విస్తీర్ణం, MIG నెం.1793 కలిగిన ఇల్లు యావత్తు (సరిహద్దులు: ఉత్తరం: MIG నెం.1792, దక్షిణం: రోడ్, తూర్పు: MIG నెం.1794, పడమర: రోడ్)కు సంబంధించి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, రంగారెడ్డి వద్ద రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ నెం.6302 ఆఫ్ 1996 కలిగిన 23 జూలై 1996 తేదీనాటి ఒరిజినల్ రిజిస్టర్డ్ డీడ్ ఆఫ్ కన్వేయన్స్ 01-04-2025న గంగారం నుండి ఓల్డ్ MIGకు ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినది.
సదరు డీడ్ ఆఫ్ కన్వేయన్స్ 23-07-1996 తేదీనాటి, రంగారెడ్డి వద్ద డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ అయిన రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్ నెం.6302 ఆఫ్ 1996 ద్వారా **శ్రీ అబ్దుల్ షుకూర్** తండ్రి స్వర్గీయ షేక్ మాదర్ సాబ్ పేరున **భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్,** MIG కాలనీ, ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్(BHEL MIG ECHS LTD, Reg No.TBC 316) నల్లగండ్ల గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు దాని ఫైనల్ ప్రెసిడెంట్ శ్రీ పి.కంటయ్య తండ్రి స్వర్గీయ పి.వెంకటేశ్వర్లుచే ఎగ్జిక్యూట్ చేయబడినది.
ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు డాక్యుమెంట్ నెం.6302 ఆఫ్ 1996 కలిగిన 23-07-1996 తేదీనాటి సదరు ఒరిజినల్ డీడ్ ఆఫ్ కన్వేయన్స్ దొరికినచో దానిని దిగువ సంతకందారుకు తిరిగి అప్పగించగలరు. పై సదరు ఒరిజినల్ డాక్యుమెంట్‌ను అనధీకృత అధికారి ఎవ్వరు దుర్వినియోగం లేదా ఇతరత్ర వినియోగించరాదు. ఎవరేని అనధీకృత వ్యక్తి దానిని దుర్వినియోగం చేసినచో దానికి నా క్లయింట్ కట్టుబడి ఉండరు. ఇందునిమిత్తమే ఈ బహిరంగ ప్రకటన జారీచేయబడినది.
సం/- ఎమ్.హేమ చంద్ర, అడ్వకేట్
ఆఫీస్: డోర్ నెం.1, మొదటి అంతస్తు, ఇం.నెం.2-3, గౌతంనగర్ కాలనీ, చందానగర్, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500050, ఫోన్ నెం.9573330001.

చలివేంద్రం ఏర్పాటు

మియాపూర్, ఏప్రిల్ 7: సత్యసాయి సేవా సంస్థల మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా భాగ్యనగర్ సమితి ఆధ్వర్యంలో భాగ్యనగర్ లో మెట్రోస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్ రావు సోమవారం ప్రారంభించారు. భగవాన్ సత్యసాయి జయంతి ఉత్సవాలలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సమితి కన్వీనర్ వాసుదేవ రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణంతో వరద నివారణ

ఆర్టీసీ కాలనీలో రూ. 1.70 కోట్లతో ఎస్ఎండీపీ పనులకు శంకుస్థాపన

మల్కాజిగిరి, ఏప్రిల్ 7: బాక్స్‌డ్రైన్ నిర్మాణాలతో వరద ముప్పును శాశ్వతంగా నివారిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మౌలాలి డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో రూ. 1.70 కోట్లతో ఎస్ఎండీపీ బాక్స్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ సునీత యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మురుగునీటి పారుదల సరిగా లేకపోవడం వల్ల వర్షాలు వచ్చిన ప్రతిసారి కాలనీలో ముంపునకు గురవుతున్నాయన్నారు. అధికారులతో సర్వే చేయించామని, నివేదికలను ప్రభుత్వానికి అందజేశామని అన్నారు. బాక్స్‌డ్రైన్ నిర్మాణం కోసం ప్రభుత్వంనిధులు మంజూరు చేసిందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతను అధికారులు పరిశీలిస్తారని అన్నారు. నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండీపీ ఈఈ మా ధవి, డీఈ సందీప్, ఏఈ వశిష్ఠ, ఏఈ మధురిమ నాయకులు అమీనుద్దిన్, సత్తయ్య, భాగ్యానంద్ రావు, ఉస్మాన్, సంతోశ్‌నాయుడు, వంశీ, హబీబుద్దీన్, ఇబ్రహీం, జానకిరామ్, సంతోశ్‌గుప్త, నవాబ్,రాజు ఉన్నారు.



మౌలాలి డివిజన్‌లో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ సునీత యాదవ్